క్లుప్తంగా

బ్రిడ్జి నిర్మించాలి

చౌటుప్పల్ : అంకిరెడ్డిగూడెం స్టేజీ వద్ద దివీస్ పరిశ్రమ ముందు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ డిమాండ్ చేశారు. అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు దోడ ఊషయ్య బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బండారు నర్సింహ్మా, ఎండి.పాషా, గడ్డం వెంకటేష్, దాసు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

బహుమతుల పంపిణీ

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని భవాని యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి మండపం వద్ద నిర్వహించిన లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి బుధవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

జనగర్జన సభకు తరలిరావాలి

మోత్కూరు: ఈనెల 27న సూర్యాపేటలో నిర్వహించనున్న జనగర్జన బహిరంగ సభకు కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దీటి సందీప్, మున్సిపల్ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. బుధవారం మండలంలోని పొడిచేడు గ్రామంలో, మున్సిపాలిటీలో ఆపార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతారన్నారు. మండలం నుంచి 5వేల మంది కార్యకర్తలు, ప్రజలు బహిరంగ సభకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఆరె శ్రీను,మధుసూదన్,నర్సిరెడ్డి, ప్రవీణ్, రాము, సంజీవ్, పద్మ, మల్లేష్, ప్రకాష్, యాదగిరి, శంబయ్య, హన్మంతు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమీషన్‌లకే అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో కమీషన్‌లకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని బీఎస్పీ మునుగోడు ఇన్‌చార్జ్ అందోజు శంకరాచారి అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యత లేని ప్రాజెక్టులను నిర్మిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సుభాష్‌చంద్రబోస్, సుక్క లింగస్వామి, నర్సింహ, పరమేష్, ప్రమీల, వాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) ఎంపీడీఓగా ఎండీ నిరంజన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న బి. యాదగిరి సెలవులపై వెళ్తడంతో వలిగొండ ఎంపీడీఓ ఎండీ నిరంజన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

పట్టు పురుగుల షెడ్ దగ్ధం


దగ్ధమైన పట్టు పురుగుల షెడ్

గుండాల: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని పట్టు పురుగులషెడ్ తో పాటు పైపులు కాలిపోయిన సంఘటన మండలంలోని పాచిల్ల గ్రా మంలో బుధవారం జరిగింది. వివరాల ప్ర కారం ..గ్రామానికి చెందిన రైతు అత్తి వెంకటయ్య తన వ్యవసాయ భూమిలోగట్లపై ఉన్న గడ్డిని తగలబెట్టడానికి మంట పెట్టారు. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న పట్టుపురుగులషెడ్ కు మంటలంటుకుని షెడ్‌తో పాటు కేబుల్ వైర్లు, పైపులు కాలిపోయాయి. సుమారు రూ.3లక్ష ల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతు వాపోయాడు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వలిగొండ. : ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామ కృష్ణ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లుకు వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ రథ యాత్ర చేపట్టారన్నారు. రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ దానయ్య , మౌనిక, కందుల అంజయ్య , సలిగంజి భిక్షపతి ,పల్లెర్ల రామచందర్, ఇందిరా, బిందు ,పల్లెర్ల ప్రియా , బలమహేందర్, వెంకట్, గల్లా మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న భువనగిరి జిల్లాలో ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బోయ లింగస్వామి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఓ నారాజుతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందలన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి జమీల్ అహ్మద్, ఏఈఓ శశిబిందు, సీఈఓ శేఖర్, శంకర్ , యాదయ్య, రవి, వెంకటేశ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఓ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్కెట్ యార్డు సెక్రటరీ పద్మజ, ఎఫ్‌పిఓ సంఘం డైరెక్టర్ వస్పరి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకురావాలన్నారు. దళారులకు ధాన్యం అమ్మకుండా ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేష్, రవి, రాజయ్య, రామలు తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రావు, నాగరాజు

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈఓ జి.జంగారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని తూర్పారబట్టి, ఆరబెట్టిన తరువాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కార్యదర్శి పద్మజ


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జంగారెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమే

● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ అంధకారమేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బొమ్మలరామారం మండలం కేకే తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తేజావత్ నరేష్ నాయక్, యూత్ అధ్యక్షుడు లౌడ్య సురేందర్ నాయక్, తుర్కపల్లి మండలం బిల్యాతండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు భూక్యా సురేష్ నాయక్, గూగులోత్ నవీన్ నాయక్, మోటకొండూర్ మండలం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బొలగాని లక్ష్మీనారాయణగౌడ్, యూత్ నాయకులు వంగపల్లి సురేష్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతులను ఆగం చేసేందుకు 3గంటల కరెంట్ ఇస్తామని ప్రకటిస్తుందన్నారు. తెలంగాణాకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అన్నారు. మరో సారి తెలంగాణలో సీఎం కేసీఆర్‌ను ఆదరిస్తూ, బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి వచ్చే ఎన్నికల్లో గొంగిడి సునీతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ ఉమ్లా నాయక్, సర్పంచ్ హర్య నాయక్, ఉపసర్పంచ్ రమేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ నాయక్, జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బూరాన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : కండువా కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం


దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని 8, 7, 13, 12వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి ఆదరించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ సబ్బండ వర్గాల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి పట్టం కట్టాలని కోరారు. అనంతరం ఇంద్రియాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, సామ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కుడికాల అఖిల బలరాం, చక్రపాణి, తడక రమేశ్, బత్తుల శ్రీశైలంగౌడ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, బాలనర్సింహ, జల్ది నర్సింహ, గుండు రాజేశ్వరీ, సీత శ్రవన్, కిరణ్, రమేశ్, పెంటయ్య, దోర్నాల గణేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

రామన్నపేట : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని.. జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోరి నిధానపల్లి, ఇంద్రపాలనగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు, మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో వారు పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరునెలలకో ముఖ్యమంత్రి మారుతాడనీ.. సంక్షేమ పథకాలు రద్దవుతాయనీ, అభివృద్ధి ఆగిపోతుందని.. వ్యవసాయానికి మూడు గంటలకు మించి కరెంటు రాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, సర్పంచ్‌లు గుత్తా నర్సింహా రెడ్డి, కాటెపల్లి సిద్దమ్మ గ్రామశాఖ అధ్యక్షుడు వర్కాల మొగులయ్య, గర్దాసు విక్రం నాయకులు మందడి ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల భిక్షంరెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, పున్న జగన్మోహన్, కడారి స్వామి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, అంతటి రమేష్, రాములు, సాల్వేరు అశోక్, పోచబోయిన మల్లేశం, నారపాక లక్ష్మన్, మందడి సాగర్‌రెడ్డి, రాస వెంకటేశం, మల్లం మల్లేశం, రవ్వ నర్సింహ, గంజి బాలమణి, కోటమ్మ, కడారి మల్లేశం, కొండ మల్లేశం, మంటి లింగస్వామి పాల్గొన్నారు.


ఇంద్రపాలనగరంలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మండలంలోని శివారెడ్డిగూడెం, ఇంద్రియాల గ్రామాలకు చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, చింతల శ్రీశైలం, బద్దం రాజేశ్వర్, పిండి మధు, ప్రశాంత్‌రెడ్డి, చంద్రప్రకాశ్, అఖిల్ రెడ్డి, శివప్రసాద్, దేవేందర్‌రెడ్డి, వర్ధన్‌రెడ్డి, కృష్ణ, రాంచరణ్, మురళి, రవీందర్, నితిష్, నవీన్, శివ, రాకేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఆలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

యాదగిరిగుట్ట: ఆలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కర్రె వెంకటయ్య, కసావు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్ష, సెక్రటరీ జనరల్‌లు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, పాపట్ల నరహరి అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీ స్కీంల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికే సాధ్యమని మరో సారి గొంగిడి సునీతను గెలిపించాలన్నారు. అంతకుముందు యాదాద్రీశుడి వైకుంఠద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్ గౌలికార్ అరుణ, తాళ్లపల్లి నాగరాజు, కో ఆప్షన్ సభ్యురాలు గోర్ల పద్మ, సయ్యద్ బాబా, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నందాసు సుజాత,యాదగిరిగౌడ్, పేరబోయిన సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, గౌలికార్ రాజేష్, ఆవుల సాయి యాదవ్, కాంటేకార్ పవన్, రామస్వామి, సూర్యనారాయణ, శారాజీ రాజేష్, లింగం యాదవ్, యాకూబ్, లకాన్, నర్సింహ తదితరులున్నారు.


యాదగిరిగుట్ట : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌లో చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కట్టెల రమేష్, రాములు, వీరమళ్ల జంగయ్య, స్వామి, నవీన్, వినయ్, విజయ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె మన్వితారెడ్డి బుధవారం పట్టణంలోని 25వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హనుమపురం కురుమ గూడెం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే సతీమణి వనిత బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి మరింత అభివృద్ధి చెందాలంటే పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే

● ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అజీంపేట , వేల్దేవి, కొండంపేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి ఎన్నికల బరిలో నిలిచానని తనను ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి , సర్పంచ్ పిల్లి శ్రీకలసుందర్, మేఘారెడ్డి పాల్గొన్నారు.


అడ్డగూడూరు : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): ఈ నెల 29న ఆలేరులో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ మొగులగాని మల్లేశం గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, పూర్ణచందర్ రాజు, కోరె భిక్షపతి, కాంబోజు భాను పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఈ నెల 29న ఆలేరులో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలేరు గడ్డపై గులాబీ జెండా ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూపల్లి భరత్,కట్టా శ్రీకాంత్, బండి మహేష్ గౌడ్, కుక్కదువ్వు ఉపేందర్,శాంతాచారి పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం): సమావేశంలో మాట్లాడుతున్న మొగులగాని మల్లేశం

రాజాపేట : ఈ నెల 29న నిర్వహించనున్న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ జిల్లా భిక్షపతి గౌడ్, శ్రీశైలం, వస్పరి విష్ణు, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు గుంటి కృష్ణ, నీరటి బాల నరసయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం


మోత్కూరు : ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామంలో చిందం రాములు అనారోగ్యానికి గురై మృతి చెందాడు. బుధవారం కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సంక్షేమ సమితి సహకారంతో రూ.10వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల వెంకటేశం, రసూల్, సత్తయ్య, పులిపలుపుల రాములు, వింజమూరు లక్ష్మణ్, ఇంజమూర్ శ్రీను, కాడిగళ్ల నరసింహ, పులుపల్పుల శ్రీను, పట్టేది జగన్, ఆకుల శ్రీను, దంతూరి నరసింహ, వలమల ఇస్తారి పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న కూరెళ్ల విజయకు బుధవారం ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.21,300 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, సునీత్, బోయిని యాకు,గణేష్, ఆది సంపత్,కూరెళ్ల విష్ణు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే


కాంగ్రెస్‌లో చేరిన వారితో బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండల పెద్దకందుకూర్, మోటకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం, తుర్కపల్లి మండలం వేల్పుపల్లి, ఆత్మకూరు(ఎం) మండలం పోతిరెడ్డిపల్లి, గుండాల పట్టణంతో పాటు వెలమజాల ముదిరాజ్ సంఘం సభ్యులు, ఆలేరు మున్సిపాలిటీటితో పాటు రాఘవాపురం, రాజాపేట మండలం పిట్టలగూడెం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో చేరికలను చూసి బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో గుబులు మొదలైందన్నారు. ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఆలేరులో పూర్వ వైభవం వచ్చిందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల, గ్రామ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా బీర్ల అయిలయ్యకు అవకాశం ఇవ్వాలని

ఎమ్మెల్యేగా బీర్ల అయిలయ్యకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆయన సతీమణి బీర్ల అనిత అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని 6వ వార్డులో బుధవారం ఇంటింటికి తిరుగుతూ అయిలయ్యను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోన్నారని తెలిపారు. ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఆలేరు అసెంబ్లీ నుంచి బీర్ల అయిలయ్యను గెలిపిస్తే ప్రజలకు మరిన్ని మంచి పనులు చేస్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి, బిట్టు సరోజా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నర్సింహగౌడ్, భరత్ గౌడ్, గుడ్ల నరేష్, బిట్టు హరీష్ పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర


కోలాటం వేస్తున్న మహిళలు


శోభాయాత్రలో పోతురాజుల విన్యాసాలు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని గాంధీపార్క్ ఆవరణలో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీదుర్గాదేవి శోభాయాత్ర బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. నవరాత్రులు పూర్తి చేసుకున్న అమ్మవారికి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఒడిబియ్యం పోశారు. కోలాట ప్రదర్శనలు, పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

బస్‌పాస్‌లు ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి

గుండాల: దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు అందించాలని వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకుడు అనంతుల ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడిదల నగేష్,నాయకులు ఎల్లయ్య, రాఘవులు, రూబేన్, అండెం యాదిరెడ్డి,యాదయ్య పాల్గొన్నారు.

● **చెరువులకు జలకళ**

రామన్నపేట : పిల్లాయిపల్లి కాలువ నీటితో మండలంలోని వెల్లంకి గ్రామంలోని శంభుని చెరువు, ఈదుల చెరువు నిండాయి. చెరువులు నిండడంతో పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఈదుల చెరువు


నిండుకుండను తలపిస్తున్న శంభునిచెరువు

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

తుర్కపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పథకాల అమలు సాధ్యమని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి గ్రామాలల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీఏసీయస్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, సర్పంచ్ మహేందర్, రాంమోహన్‌శర్మ, వాణిఅమరేందర్ రెడ్డి, సత్యనారాయణ,ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ప్రభాకర్, రఘురాములుగౌడ్, మోహన్‌రెడ్డి, మత్తయ్య, తిరుపతిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం , రామాజీపేట గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కర్రె వెంకటయ్య, మొగిలిపాక తిరుమల, మొగిలిపాక రాంచందర్, ఆరె స్వామి, రఘుపతి రెడ్డి, బీరుమల్లయ్య, మోటె శేఖర్, రమేష్, కర్రె రాజశేఖర్, గోపగాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు